రాగం : తాళం : గానం : భువనకృతి
రచన : అవినాష్ సంగీతం : కె. రామాచారి

# 186. ఓ వెన్నెలా

ప ॥ ఓ వెన్నెలా నేలపైకే చేరావేంటిలా

ఆ గాలిలా నన్ను తాకెశావే చల్లగా

నాకోసం మెల్లగా జారాను అంటావు ఔనా... ॥ ఓ వెన్నెలా ॥

చ ॥1 ఆ జాబిలే నిన్ను పంపించిందే వెన్నెలా

ఈరేయి రంగులే చూపించడానికి లే ఔనా ॥ ఓ వెన్నెలా ॥

చ ॥2 నీతోడు నేస్తం నాకంటు సొంతం

నీ మంచు రూపం పొందేదెలా...

ఈ రేయి సైతం నీ చూపు సొంతం

నీతీరు మాత్రం – మరి వింతగా

కనపడకుండా పోయేలోగా – చూపిస్తావే నీ చెలిమంతా

నీకై చూస్తూ ఉండేలాగా – వేచుంటుందే నామనసంతా

అంతదూరముండకుండ – రాలేవా నేరుగా – ఇలాగా ॥ ఓ వెన్నెలా ॥

చ ॥3 ఆకాశమంతా తారలంతా... నీ కోసమేనా ఇలగాలేనా

ఊహల్లోచేరి ఉర్రూతలూగి... మేలతోనే జత్తై చేరవా

కల అనుకోనా... కాదన్నానా... కాసేపైనా నీజత కానా

ఈనాడైనా – ఏనాడైనా నా తోడైనువు ఉండాలమ్మా

అందమైన వెన్నెలమ్మ రాలేవ నేరుగా ఇలాగా ॥ ఓ వెన్నెలా ॥